సమావేశంలో మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

ఆదాయ మార్గాలపై అన్వేషించండి

కొడంగల్, అక్టోబర్ 21: మహిళా సంఘాలు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు అంజిలమ్మ అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చిన లాభాలతో కుటుంబాన్ని చక్కదిద్దుకోవడంతో పాటు పిల్లలకు మంచి చదువులు నేర్పించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, జిల్లా అడిషనల్ డీఆర్‌డీ సరోజ, డీపీఎం ఐబీ వీరయ్య, ఏపీఏం వెంకన్నతో పాటు సీసీలు పాల్గొన్నారు.

కొలువుదీరిన మార్కెట్ కమిటీ కొత్త పాలక మండలి



ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

కొడంగల్, అక్టోబర్ 21: కొడంగల్ మార్కెట్ కమిటీ కొత్త పాలక మండలి సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు డైరెక్టర్లతో మార్కెట్ శాఖ డీఎంవో సారంగపాణి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా అంబయ్యగౌడ్(రుద్రారం, కొడంగల్) వైస్ చైర్మన్‌గా ఆకారం వేణు(దుద్యాల గ్రామం) డైరెక్టర్లు గా సి.నర్సింహులులు, సేవ్యానాయక్, రాములు, ఆసిఫ్‌ఖాన్, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, చెన్నమ్మ, మల్లికార్జున్, అంజయ్య, భాస్కర్ నాయక్‌లతో పాటు ట్రేడ్ సభ్యులుగా మల్లేశ్‌కుమార్, మహేశ్‌కుమార్‌లు పదవులను అలంకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అంబయ్యగౌడ్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కమిటీ సభ్యులంతా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్, మార్కెట్ సూపర్‌వైజర్ దేవదత్తు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

వికారాబాద్, అక్టోబర్ 21: వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్‌రెడ్డితో శంకుస్థాపనలు చేశారు. 20వ వార్డు రాజీవ్ గృహకల్పలో సీసీ రోడ్డు, యూజీడీ పైప్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 10వ వార్డు అంతగిరిపల్లిలో, 28 వార్డు పాత గంజి, 17వ వార్డు రాజీవ్ నగర్ కాలనీ కాలనీలలో సీసీ రోడ్డు, యూజీడీ పైప్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ లాంటి వివిధ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్, కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, దేవి, నాయకులు మోముల రాజ్‌కుమార్, రెడ్యానాయక్, అసీబ్, శ్రీనివాస్ ముదిరాజ్, సురేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఇర్ఫాన్, కాంట్రాక్టర్లు యూనిస్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

పవాబుపేట, అక్టోబర్21: 2001-02 సంవత్సరంలో మండల పరిధిలోని యెల్లకొండ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణకుమారి, అంజయ్య, ఇమామ్, రామకృష్ణారెడ్డి, రాజు, ప్రతాప్, మనోహర్, బాలకుమార్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మృత్యుంజయ హోమం

తాండూరు రూరల్, అక్టోబర్ 21 : తాండూరు మండలం, కొత్తాపూర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. కర్నాటక మాజీ మంత్రి అరవింద లింబావళి, ఆలయ చైర్మన్ నవీన్‌రెడ్డి దంపతులు హోమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పలువురు పాల్గొన్నారు.

ఫ్రిజ్ పేలి కాలిపోయిన ఇల్లు

కులకచర్ల, అక్టోబర్ 21: ఫ్రిజ్ పేలి ఇల్లు కాలిపోయిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్‌పల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చాకల్‌పల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య గత నెల ఫ్రిజ్ తీసుకున్నాడు. సోమవారం ఫ్రిజ్‌లో గ్యాస్ సంబంధిత సమస్య వలన మంటలు భగ్గుమని అంటుకొని ఇల్లు అంతా వ్యాపించాయి. ఆ సమయంలో ఇళ్లు తాళం వేసి ఉంది. తాళం వేసిన ఇంట్లో నుంచి పొగ రావడాన్ని గమనించిన గ్రామస్తులు తాళాన్ని పగుల గొట్టి మంటలను ఆర్పారు. మంటల్లో ఇంట్లో ఉన్న వస్తువులు, రూ. 30 వేల నగదు అగ్నికి ఆహుతి అయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మంటల వ్యాపించిన సమయంలో కుటుంబీకులు కూలి పనికి వెళ్లడం వలన ప్రాణహాని తప్పిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే వంట గ్యాస్ అయిపోయి ఉండటం వలన పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.

నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 21: ప్రజలకు నాణ్యమైన తాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలలో ఏమైనా అపోహలుంటే వాటిని తొలగించాలని, వర్షాధారంగా వచ్చే నీరు మంచివని, వాటిని శుద్ధి చేసి సరాఫరా చేస్తారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకువచ్చి శుద్ధి చేసి ప్రజలకు ఇంటింటికీ అందిస్తారని పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీ సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. నీరు కలుషితం కాకుండా చూడాలని చెప్పారు. నారాయణఖేడ్‌లో కలుషిత నీటిని తాగడం ద్వారా ఇరువురు చనిపోయినట్లు వార్తాపత్రికలలో వచ్చిందని, ఎట్టి పరిస్థితిలో నీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన నీరు ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు మంచి నీరు అందించే గురుతరమైన బాధ్యత మీపై ఉందన్నారు. కొందరు పని తప్పించుకొని ప్రభుత్వంపై అభియోగాలు మోపేలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడైనా మోటార్‌లు చెడిపోతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. నీరు రానియెడల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, సమస్యలు ఏర్పడినపుడు మీరు చేతులు ఎత్తేస్తుండడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి కోటి రూపాయలు ఇచ్చామని సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ చల్మారెడ్డి, ఎంపీడీవో కరీం, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పరిగి, చిట్యాల్, కులకచర్ల మండలం చెల్లాపూర్, చౌడాపూర్ మండలం చాకల్‌పల్లికు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అందజేశారు. ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

లింకురోడ్లకు రూ.117 కోట్లు మంజూరు

వివరాలు వెల్లడిస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తాండూరు రూరల్, అక్టోబర్ 21 : తాండూరు మండలంలోని లింకు రోడ్ల అభివృద్ధికి రూ.117 కోట్లు మంజూరైనట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో మండలంలోని లింకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ రోడ్లు అభివృద్ధి చేస్తే, గ్రామాల మధ్య దూరం తగ్గుతుందని, పట్టణానికి రాకపోకలు సాగించే ప్రజలకు సమయంతోపాటు ప్రయాణభారం తగ్గుతుందన్నారు. మండలంలో గౌతాపూర్ - చెన్‌గేష్‌పూర్, గౌతాపూర్ -గోపన్‌పల్లి, కొత్తాపూర్-సిరిగిరిపేట, మిట్టబాసుపల్లి - మల్కాపూర్, బషీరాబాద్- కరణ్‌కోట, బెల్కటూర్ - వీరారెడ్డిపల్లి, తాండూరు -నారాయణపూర్, సిరిగిరిపేట - సంకిరెడ్డిపల్లి, సిరిగిరిపేట -అల్లాపూర్, మిట్టబాసుపల్లి - బెల్కటూర్ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టెల జర్నప్ప, మాజీ సర్పంచ్‌లు బుడ్డెల్లి సాయిలు, శ్రీశైలంగౌడ్, చెన్‌గేష్‌పూర్ వెంకట్‌రెడ్డి,నర్సిరెడ్డి, తుపాకుల అనిల్, శ్రీనివాస్‌గౌడ్, గని కార్మిక సోసైటీ చైర్మన్ పండరి, రాంరెడ్డి, బోయిని నర్సింహులు, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కృషితో మండల రోడ్లకు మహర్దశ

బషీరాబాద్, అక్టోబర్ 21 : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కృషితో మండలంలోని పలు గ్రామాల రోడ్లకు మహర్దశ పట్టిందని బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రోడ్ల నిర్మాణం, నిధుల వివరాలను వెల్లడించారు. గొట్టిగకలాన్-పటిమీది పల్లి 1.25 కిలో మీటర్లకు గాను రూ. 87.50లక్షలు, నవాంద్గి శివాలయం వరకు 0.80 కిలో మీటర్లకు రూ. 56లక్షలు, నవాంద్గి-హాల్‌కోడ్(కర్ణాటక) లీమిట్స్ 1.45 కిలో మీటర్లకు గాను రూ. 101.50లక్షలు, మంతట్టి-జీవన్గి 5.36 కిలో మీటర్లకు రూ 375లక్షలు, బషీరాబాద్-కరణ్‌కోట్ 12 కిలో మీటర్లకు గాను రూ. 30 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకుడు రాంరెడ్డి పాల్గొన్నారు.

నూతన ఏఈఈగా శ్యాంప్రసాద్ నియామకం

పెద్దేముల్, అక్టోబర్ 21: మండల ఇరిగేషన్ నూతన ఏఈఈగా శ్యాంప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల ప్రభుత్వం టీజీపీఎస్సీ-2024 ద్వారా ఏఈల నియామకానికి నిర్వహించిన పోటీ పరీక్షల్లో శ్యాం ప్రసాద్ ఉత్తీర్ణత సాధించి ఏఈఈ ఉద్యోగాన్ని సాధించారు. ఉద్యోగ నియామకం పొందిన తరువాత మొదటి పోస్టింగ్‌లో భాగంగా తాండూరు సబ్ డివిజన్‌లోని పెద్దేముల్ మండల ఇరిగేషన్ ఏఈఈగా విధుల్లో చేరారు.గతంలో కొన్ని సంవత్సరాలుగా పెద్దేముల్ ఇరిగేషన్ ఏఈగా పనిచేసిన నవీన్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో నూతన మండల ఇరిగేషన్ ఏఈఈగా శ్యాంప్రసాద్ నియామకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పారుదల శాఖ పరిధిలోని చెరువులు, కుంటల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

హెల్త్‌సబ్ సెంటర్ పనులు ప్రారంభం..

దౌల్తాబాద్, అక్టోబర్ 21: మండలంలోని దేవర్‌ఫస్లవాద్ గ్రామానికి మంజూరైన హెల్త్ సబ్ సెంటర్‌ను సోమవారం క్రీడా ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. దీనిని రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సమీపాన ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు హెల్త్ సబ్‌సెంటర్ ఎంతో ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కాంగ్రెస్ నాయకులు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నాగేందర్, కాంట్రాక్టర్ మంజులాల్‌నాయక్, పాండునాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన..

ధారూరు, అక్టోబర్ 21: ధారూరు మండల పరిధిలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లింది. వర్షంతో ప్రయాణికులు ఎక్కడికక్కడ ఆగిపోయారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షానికి పంట పొలాలు నీటితో నిండిపోయాయి.

సమ్మెటీవ్ అసెస్మెంట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దేముల్, అక్టోబర్ 21 : పాఠశాలల్లో విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని పెద్దేముల్ మండల ఎంఈవో నర్సింగ్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుద్దారం, తింసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి సమ్మెటీవ్ అసెస్మెంట్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర సమగ్ర ముల్యాంకనం చేయడంలో భాగంగా ప్రతి విద్యా సంవత్సరం 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందరికీ సుమారు నాలుగు ఫార్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలు, 2 సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 2 ఫార్మెటివ్ అసెస్మెంట్ పరీక్షలు నిర్వహించగా సోమవారం నుంచి మండలంలో 61 ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మెటివ్ అసెస్మెంట్ -01 పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు కె. గాయత్రి, ఫక్రూ జమాన్, సీఆర్పీ నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

ధారూరు, అక్టోబర్ 21; ధారూరు సీఐ గా రఘురాములు బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ధారూరు సీఐగా పని చేసిన బి. బీమ్‌కుమార్ వికారాబాద్ పట్టణ సీఐగా బదిలీపై వెళ్లగా, సీసీఎస్ లో పని చేసిన రఘురాములు ధారూరుకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

పెద్దేముల్, అక్టోబర్ 21 : మండల పరిధిలోని మారేపల్లి తాండ గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 116 లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాండు నాయక్, గ్రామస్తులు సోమవారం మండల తహసీల్దార్ కె.కిషన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మారేపల్లి తండా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గ్రామానికి సమీపంలో సర్వే నెంబర్ 116లో సుమారు ఎనిమిది ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని, గ్రామానికి చెందిన వీరారెడ్డి అనే వ్యక్తి ఇందులో కొంత భూమిని అక్రమించుకొన్నాడని ఆరోపించారు. అలాగే గ్రామానికి చెందిన రూప్లా నాయక్‌కు అమ్ముకోవ డానికి కూడా చూయించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి అమ్ముకోవడానికి చూస్తున్న వీరా రెడ్డిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కె.కిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో మారేపల్లి తండా మాజీ సర్పంచ్ పాండు నాయక్,మాజీ ఉపసర్పంచ్ రాము నాయక్, హన్మ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చౌదర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేత

కొడంగల్, అక్టోబర్ 21: దుద్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారంతో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్ గౌడ్, దుద్యాల ఎంఈవో విజయరామారావుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అలాగే బొంరాస్‌పేట మండలంలోని చిల్ముల్‌మైల్వార్ పాఠశాలతో పాటు చౌదర్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేషనల్ మెరిట్ కమ్ స్కాలర్‌షిప్ స్టడీ మెటిరియల్ అందించినట్లు తెలిపారు. నేషనల్ మెరిట్, స్కాలర్‌షిప్ టెస్ట్‌లకు ఉపయోగపడే తెలుగు, ఇంగ్లిష్ మీడియానికి సంబంధించి ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చౌదర్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడ్, యూటీఎఫ్ నాయకులు రాములు, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి శశివర్ధన్, తపస్ నాయకులు శ్రీప్రియ, శివకుమార్, ఆనంద్, శ్రీనివాస్ తదిరతులు పాల్గొన్నారు..

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పరిగి, అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల సం స్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పరిగి మండలం సుల్తాన్‌పూర్ స్టేజీ వద్ద గల పోలీసు అమరవీరుడు విజయభాస్కర్‌రెడ్డి విగ్రహానికి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవిగౌడ్ ఆధ్వర్యంలో సోమ వారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివా ళులు అర్పించి, వారి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, పండరి, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజా పాలనకు రెండు దరఖాస్తులు

బంట్వారం, అక్టోబర్ 21 : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పాలనకు రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీవో నాగ రాజ్ తెలియజేశారు. ఉచిత విద్యుత్ కొరకు ఈ దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచిం చారు. కార్యక్రమం లో తహసీల్దార్ విజ య్ కుమార్, ఏపీవో సుధాకర్, ఏపీఎం దేవయ్య ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో దరఖాస్తులు నిల్

కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలనకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని ఎంపీడీవో డానియల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప, ఏపీఎం శివకుమార్, ఏపీవో, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి ఫాతిమా బేగం భర్త షరీఫ్, వయస్సు: 35 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇం.నెం.1-31, గ్రామము రేగడి దోసాడ, మండలము షాబాద్, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు, లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్థి షెడ్యూల్ : - గ్రా॥ శ్రీగురు వెంకటేశ్వర కాలనీ, నాగర్‌గూడ, తాళ్ళపల్లి, మం॥ షాబాద్, జిల్లా రంగారెడ్డి లో గల సర్వే నం.308, ప్లాటు నెం.14లో 150 చదరపు గజముల ప్లాటు కలదు.

హద్దులు : - ఉత్తరము : ప్లాటు నెం.13, **దక్షిణము:** ప్లాటు నెం.15, **తూర్పు :** ప్లాటు నెం.10, **పడమర :** 24 ఫీట్ల వైడ్ రోడ్

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేరడి ప్రవీణ్ కుమార్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 29 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇం.నెం.2-82, గ్రామము బీపునుంతల, మండలము తలకొండపల్లి, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్థి షెడ్యూల్ : - గ్రా॥ బీపునుంతల, మం॥ తలకొండపల్లి, జిల్లా రంగారెడ్డిలో గల ఇల్లు నం.2-56, 80 చదరపు గజములు కలిగి 405 Sq.FTS RCC Roofing కలిగి ఉంది.

హద్దులు : - ఉత్తరము : యాదయ్య ఇల్లు మరియు శేలి సందు, **దక్షిణము:** కె. శ్యాం బాబు గృహము **తూర్పు :** రోడ్డు, **పడమర:** వెంకటయ్య గృహము శేలి సందు

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి ఫాతిమా బేగం భర్త షరీఫ్, వయస్సు: 35 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇం.నెం.1-31, గ్రామము రేగడి దోసాడ, మండలము షాబాద్, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు, లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్థి షెడ్యూల్ : - గ్రా॥ తిమ్మాజపేట, మం॥ తిమ్మాజపేట, జిల్లా నాగర్‌కర్నూల్, సబ్ జిల్లా మహబూబ్‌నగర్, తిమ్మాజపేట గ్రామ శివారులో సర్వే నం. 290/B, 287/B ప్లాటు నం.160, 133 చదరపు గజముల ప్లాటు కలదు.

హద్దులు : - తూర్పు : 25 ఫీట్ల రోడ్డు, **పశ్చిమం:** ప్లాటు నెం.159, **ఉత్తరం:** 33 ఫీట్ల రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నం.161

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌